
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



వికారాబాద్ - మేడ్చల్
జిల్లాల వార్తలు

గురువారం 26 డిసెంబరు 2024



కేక్ కట్ చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

క్రిస్మస్ సంబురం

జిల్లా వ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ సంబురాలు అంబరాన్నంటాయి. ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా వేకువజాము నుంచే భక్తులు చర్చిలకు బారులుదీరారు. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. బిషప్‌లు కేక్ కట్ చేయించి ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు దైవ సందేశం వినిపించారు. వికారాబాద్ మెథడిస్టు చర్చిలో జరిగిన ప్రార్థనల్లో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమను పంచమని జీసస్ మానవాళికి బోధించారన్నారు. బైబిల్ ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందిస్తుందన్నారు. దేవుడు కరుణామయుడు, పాపాలు చేసిన వారిని క్షమించి వారు మంచి మార్గంలో పయనించడానికి మార్గం చూపుతారన్నారు.



ఘట్‌కేసర్ లోకల్ గాస్పల్ చర్చిలో ప్రార్థన చేస్తున్న భక్తులు



మేడ్చల్ చర్చిలో దైవ సందేశం ఇస్తున్న పాస్టర్



ప్రార్థన చేస్తున్న బిషప్‌లు



వికారాబాద్ పట్టణంలోని మెథడిస్ట్ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న భక్తులు



ఘట్‌కేసర్ బల్దియా పరిధిలోని చందుపట్లగూడలో కురుస్తున్న వర్షం

కురిసిన ముసురు.. పెరిగిన చలి

ఒక్కసారిగా చల్లబడిన వాతావరణం

- సెలవు కావడంతో ఇళ్లకే పరిమితమైన జనం
- మర్పల్లిలో 16.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు

రంగారెడ్డి అర్బన్/ఘట్‌కేసర్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో పగలు వాతావరణం కూడా చల్లబడింది. అల్పపీడన ప్రభావంతో ఉమ్మడి జిలల్లాలో పలు చోట్ల ముసురు పడింది. మరి కొన్ని చోట్ల వాతావరణం చల్లబడి చిరు జల్లులు కురిశాయి. రంగారెడ్డి జిల్లా కందుకూరు, యాచారం, మొయినాబాద్, ఇబ్రహీంపట్నం మండల పరిధిలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తుంపరలా వర్షం పడింది. వికారాబాద్ జిల్లా వర్షం లేకున్నప్పటికీ వాతావరణం చల్లబడింది. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల పరిధిలో మోస్తరు వర్షం కురిసింది. మంగళవారం అర్ధరాత్రి దాటాక ప్రారంభమైన ముసురు బుధవారం ఉదయం 10 గంటల వరకు కురిసింది. బుధవారం క్రిస్మస్ సందర్భంగా సెలవు కావడంతో వర్షం, చలి తీవ్రత కారణంగా జనాలు ఇళ్లకే పరిమితమయ్యారు. వికారాబాద్ జిల్లా మర్పల్లిలో 16.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. అలాగే ఫరూక్‌నగర్ మండలం మొగిలిగిద్ద, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేట మండలం అలియాబాద్‌లో 18.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది.



మొయినాబాద్‌లో కురుస్తున్న తుంపర వాన

ప్రయోగం చేసేదెలా!



సరిపడా లేని రసాయనాలు, పరికరాలు

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల షెడ్యూల్ ప్రకటించినా ప్రయోగశాలల్లో అవసరమైన రసాయనాలు లేక ప్రయోగాలు అంతంత మాత్రంగానే సాగుతున్నాయి. ప్రాక్టికల్ సిలబస్‌కు అనుగుణంగా ప్రయోగ పరికరాలు, రసాయనాలు అందుబాటులో లేక ఈసారి కూడా ప్రయోగ తరగతులు తూతూ మాత్రంగానే కొనసాగాయి. జిల్లాలో మొత్తం 77 జూనియర్ కళాశాలు ఉండగా సెకండియర్ సైన్స్ (జనరల్) విద్యార్థులు 558 మంది, ఒకేషనల్ 1,339 మంది మొత్తం 1,897 మంది ఈ ఏడాది ప్రయోగ పరీక్షలకు హాజరుకానున్నారు.

- కళాశాలల్లో ఏడేళ్లుగా నిలిచిన కొనుగోళ్లు
- అరకొరగా నిర్వహిస్తున్న ప్రయోగ తరగతులు
- సమీపిస్తున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు
- ఆందోళనలో సెకండియర్ విద్యార్థులు
- త్వరగా కొనుగోళ్లకు విద్యార్థుల డిమాండ్



జూనియర్ కళాశాలలు	77
విద్యార్థులు	13,178
సైన్ విద్యార్థులు	
మొదటి సంవత్సరం	1,113
రెండో సంవత్సరం	1,897

వికారాబాద్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సైన్స్ ప్రయోగాల నిర్వహణకు అవసరమయ్యే రసాయనాలు, ప్రయోగపరికరాలను ఇంతకు ముందు ప్రభుత్వమే సరఫరా చేసేది. అయితే కొన్నేళ్లుగా రసాయనాలు, పరికరాలు సరిపడా అందుబాటులో లేక సైన్స్ విద్యార్థులకు ప్రయోగ తరగతులు అరకొరగానే నిర్వహిస్తున్నారు. పరీక్షలు సమీపిస్తుండడంతో కొన్ని కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు, సంబంధిత లెక్చరర్లు వ్యక్తిగతంగా రసాయనాలు తెప్పించి ప్రయోగాలు చేయిస్తున్నట్లు తెలుస్తోంది.

77 జూనియర్ కళాశాలలు

జిల్లాలో మొత్తం 77 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. వాటిలో 13 ప్రభుత్వ, 10 బీసీ సంక్షేమ, 10 కేజీబీవీ, 9 మోడల్, 6 సాంఘిక సంక్షేమ, 6 గిరిజన సంక్షేమ, 2 టీఎస్ఆర్‌జేసీ, 6 మైనార్టీ గురుకుల, 15 ప్రైవేట్ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో మొత్తం 13,178 మంది విద్యార్థులున్నారు. వీరిలో ప్రైవేట్, గురుకుల, కేజీబీవీ, మోడల్ విద్యాలయాల్లో 9,748 మంది, ప్రభుత్వ జూనియర్

మిగతా 8వ పేజీలో...

ఇటీవలే నిధుల విడుదల



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పదేళ్లుగా రసాయనాలు, పరికరాలు కొనుగోలు చేయలేదు. ప్రయోగాలకు అవసరమయ్యే సామగ్రి కొనుగోలు చేసేందుకు ఇటీవలే నిధులు విడుదలయ్యాయి. ఒక్కో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.25 వేలు మంజూరు చేశారు. రసాయనాలు, పరికరాలు కొనుగోలు చేసే ప్రక్రియ ప్రారంభమైంది. వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది.

-కుమారస్వామి, ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, పరిగి

నేడు డయల్ యువర్ డీఎం

తాండూరు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఈనెల 26 (నేడు)వ తేదీ తాండూరు, పరిగి బస్‌డిపోల పరిధిలో 'డయల్ యువర్ డీఎం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మేనేజర్లు సురేశ్ కుమార్, కరుణ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. ప్రయాణికులు తాండూరుకు సంబంధించి సెల్ నంబర్ - 99592 25252, పరిగికి సంబంధించి సెల్ నంబర్ - 99592 25253లకు ఫోన్ చేయాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



దూడ కళేబరాన్ని పరిశీలిస్తున్న ఫారెస్టు బీట్ అధికారి రాములు

చిరుత దాడిలో లేగదూడ మృతి

దౌల్తాబాద్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): చిరుత దాడిలో లేగ దూడ మృతి చెందిన సంఘటన దౌల్తాబాద్ మండలంలో జరిగింది. ఫారెస్టు బీట్ అధికారి రాములు తెలిపిన వివరాల ప్రకారం.. చల్లాపూర్ గ్రామానికి చెందిన కోలుముల సాయప్ప రోజు మాదిరిగా తన పొలం దగ్గర ఎద్దులు, ఆవులతో పాటు లేగదూడను కట్టేశాడు. కాగా, ఉదయం పొలం దగ్గరకు వెళ్లే సరికి సగం తిన్న దూడ కళేబరం కనిపించింది. కాగా, మంగళవారం రాత్రి చిరుత దాడిలో దూడమృతి చెందిందని సాయప్ప తెలిపాడు. దీంతో ఫారెస్టు బీట్ అధికారి రాములు బుధవారం సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. లేగ దూడపై చిరుత దాడి చేసిందా, హైనా అనేది పాదముద్రలను పరిశీలన చేపట్టినట్లు తెలిపారు.

ధ్యాన మార్గం విశ్వశాంతికి దోహదం

పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయభాస్కర్‌రెడ్డి





ఆధ్యాత్మిక పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సీబీఐ మాజీ డైరెక్టర్ కార్తికేయన్

ఆమనగల్లు , డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పత్రీజీ చూపిన ధ్యాన మార్గం విశ్వశాంతికి దోహద పడుతుందని పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ కోర్పోలు విజయభాస్కర్‌రెడ్డి, ధ్యాన గురువు పరిణతి పత్రీజీ అన్నారు. కడ్తాల మండలం అన్మాస్‌పల్లి కైలాసపురి మహేశ్వర మహాపిరమిడ్‌లో పత్రీజీ ధ్యాన మహాయాగం వేడుకలు-3 అట్టహాసంగా కొనసాగుతున్నాయి. బుధవారం ఐదవ రోజు వేడుకలకు ధ్యానులు, సందర్శకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సీబీఐ మాజీ డైరెక్టర్ కార్తికేయన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రిస్మస్ పండగ నేపథ్యంలో ట్రస్ట్ నిర్వాహకులు కేక్‌కట్ చేశారు.



పోటీల్లో గెలిచిన జట్టుకు బహుమతి అందజేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

వాజ్‌పేయి సేవలు మరువలేనివి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): అటల్ బిహారి వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు మరువలేనివని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని ఎదులాబాద్‌లో క్రికెట్ పోటీలను నిర్వహించారు. గెలిచిన జట్టుకు ఆయన పెరిక సంఘ భవనంలో బహుమతులు అందజేశారు. వాజ్‌పేయి బడుగుల సంక్షేమానికి కృషిచేశారన్నారు. ఎదులాబాద్‌కు చెందిన బీజేపీ నాయకుడు కాలేరు రామోజీ క్రికెట్ పోటీలు నిర్వహించడం గొప్ప విషయం అని ఈటల కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్ మహేష్, నర్సింహ, శ్రీరాములు, అంజనేయులుగౌడ్, రఘు, శ్రీరామ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

వడివడిగా వరినాట్లు

ఊపందుకున్న యాసంగి సాగు

- 13,778 ఎకరాల్లో సాగు అంచనా
- వేధిస్తున్న కూలీలు, ట్రాక్టర్ల కొరత
- సన్నాల సాగుపై రైతన్న చూపు
- అందుబాటులో విత్తనాలు, ఎరువులు



బొక్కోనిగూడలో వరి నాటు వేస్తున్న మహిళలు

ఘట్‌కేసర్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి):జిల్లా వ్యాప్తంగా యాసంగి వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ ఏడాది చలితీవ్రత తక్కువగా ఉండటంతో నారు ఏపుగా పెరిగింది. దీంతో రైతులంతా నాట్లు వేసే పనుల్లో తలమునకలై ఉన్నారు. ఘట్‌కేసర్ మండలంలో ఒకవైపు మూసీ మరోవైపు ఎరిమల్లెవాగు ఉండటంతో సాగునీటికి ఇబ్బంది లేకుండా పోయింది. దీంతో రైతులు

మిగతా 8వ పేజీలో...

కూలీల కొరత తీవ్రంగా ఉంది



వరినాట్లు వేసేందుకు ట్రాక్టర్లు, కూలీలు దొరకడం లేదు. అందరూ ఒకేసారి నాటు పనులు ప్రారంభించడం వలన ఈ సమస్య తలెత్తుతుంది. దీంతో కూలీలు చెప్పిన రోజునే నాటుకోసం ఏర్పాట్లు చేసుకోవాల్సి వస్తోంది. ఒకచోట నాటు పని పూర్తి చేశాను. మరోచోట వేసేందుకు ఎదురు చూస్తున్నాను. -వాకిటి ప్రవీణ్‌రెడ్డి, రైతు, బొక్కోనిగూడ

మేడ్చల్ పెద్దచెరువుకు మహర్దశ

- కట్టపై సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు
- మరో రూ.50లక్షలకు ప్రతిపాదన
- కట్ట అభివృద్ధితో సాఫీగా ప్రయాణం

7

ఘనంగా మైసమ్మకు బోనాలు

- ఆకట్టుకున్న బోనాల ఊరేగింపు
- ప్రత్యేక ఆకర్షణగా జోగిని శ్యామల
- ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే యాదయ్య

7

సదాలక్ష్మమ్మ జయంతి వేడుక



సదాలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు

పరిగి, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉద్యమ నాయకురాలు, తొలి మహిళా మంత్రి, డిప్యూటీ స్పీకర్ ఎస్సీ వర్గీకరణ వ్యవస్థాపక సిద్ధాంత కర్త సదాలక్ష్మమ్మ 96వ జయంతిని బుధవారం పరిగిలో నిర్వహించారు. సదాలక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఉద్యమ కారులు పి.రామన్న మాదిగ, కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.రామకృష్ణ మాట్లాడుతూ.. సదాలక్ష్మమ్మ ఆశయసాధనకు కృషిచేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం పరితపించారని పేర్కొన్నారు. ఆమె విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు రత్నం, వినోద్, వెంకటయ్య, భీమయ్య, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన యాత్రకు తరలిన విద్యార్థులు

దోమ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దిర్సంపల్లి పాఠశాల విద్యార్థులకు బుధవారం విజ్ఞాన, విహారయాత్రకు వెళ్లారు. వరం గల్ జిల్లా లక్నవరం, వేయిస్తంభాల గుడి, రామప్ప, భద్రకాళి ఆలయం, వరంగల్ పోర్టు లాంటి ప్రదేశాలను తిలకించారు. ప్రధానోపాధ్యాయుడు ఆర్.కేశవులు మాట్లాడుతూ.. కాకతీయుల కాలం నాటి చెరువులు, కట్టడాలపై విద్యార్థులకు తెలియపర్చామన్నారు.

నేటి నుంచి ముద్దాయిపేట్ ఎల్లమ్మ జాతర

యాలాల, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): ముద్దాయిపేట్ ఎల్లమ్మ తిరుణాల జాతర ఈ నెల 26 నుంచి ఈ నెల 28వ తేదీ వరకు జరుగుతుందని ఆలయ ధర్మకర్త, మాజీ ఎంపీటీసీ దేవగారి రాములు బుధవారం తెలిపారు. గురువారం నేడు రాత్రి 8 గంటలకు అమ్మవారి ఊరేగింపు, 27న సాయంత్రం సిడే, భజన, 28న సాయంత్రం చుక్క బోనాలు, పోతురాజు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. జాతర సందర్భంగా రోజూ భజన కార్యక్రమం ఉంటుందన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై జాతరను విజయంతం చేయాలని రాములు కోరారు.



ఆలయంలోని ఎల్లమ్మ అమ్మవారు



30న హకీంపేటలో సీపీఎం సభ



కరపత్రాలు విడుదల చేస్తున్న ఆర్.మహిపాల్, రైతులు

కొడంగల్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): లగచర్ల రైతులపై అక్రమ కేసులు ఎత్తేయాలని ఈ నెల 30న దుద్యాల మండలంలోని హకీంపేట్ గేటు వద్ద నిర్వహించే సీపీఎం సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరుకానున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్.మహిపాల్ తెలిపారు. బుధవారం ఆయన లగచర్లలో రైతులతో కలిసి సభ సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. లగచర్ల ఘటనలో అరెస్టయిన రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశానికి రైతులు, వారి కుటుంబీకులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశానికి సీపీఎం రాష్ట్రవర్గ సభ్యులు జాన్‌వెస్లీ, డీజీ నర్సింహారావు, కమిటీ సభ్యులు హాజరవుతారని తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి కృషి



పూజల్లో శ్రీనివాస్‌గుప్తా, తదితరులు

మొయినాబాద్ రూరల్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తోందని పీసీసీ కోకన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలోని శివాలయం ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివాలయంలో లింగానికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అ పరమ శివుడి అనుగ్రహం అందరిపైనా ఉండాలని ప్రజలందరూ పాడి పంటలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దేవాలయల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


దీక్షలో జేఏసీ నాయకులు

గట్టిప్పలపల్లిని మండల కేంద్రం చేయాలి

తలకొండపల్లి, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): గట్టిప్పలపల్లిని మండల ప్రకటించే వరకు పోరాటం కొనసాగిస్తామని జేఏసీ నాయకులు తేల్చి చెప్పారు. గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 55వ రోజుకు చేరాయి. దీక్షలకు మద్దతుగా గ్రామంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, మహిళలు, యువకులు ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రం ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రభుత్వపరంగా సహకరించాలని జేఏసీ నాయకులు కోరారు. గట్టిప్పల పల్లి మండలకేంద్రం ఏర్పాటుకు అన్ని విధాలా అనుకూలంగా ఉందని తెలిపారు. దీక్షల్లో జేఏసీ ఛైర్మన్ అశోక్‌గౌడ్, వైస్‌ఛైర్మన్ శరత్‌చంద్ర, నాయకులు ఆంజనేయులు గౌడ్, ముత్యాలు, ఏదుల రవి, మన్న వెంక టయ్య, మల్‌రెడ్డి, కరుణ, పరుషోత్తం, సాయిబాబా, మహవీర్, యాదయ్య, కృష్ణయ్య, జంగయ్య, మోహన్ రెడ్డి, కృష్ణయ్య, బాలయ్య కిషన్, రాములు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే శంకర్‌కు చెక్కు ఇస్తున్న అశోక్‌యాదవ్

పూర్వజన్మ సుకృతంతోనే సామాజిక సేవ

షాద్‌నగర్ అర్బన్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): పూర్వజన్మ సుకృతం ఉంటేనే సామాజిక సేవ చేయడానికి ముందుకు వస్తారని ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ అభిప్రాయపడ్డారు. దాతల సహకారంతో చేపట్టిన షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి చటాన్‌పల్లికి చెందిన నందారం అశోక్‌యాదవ్ రూ.10లక్షల చెక్కును విరాళంగా అందజేశారు. బుధవారం కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించడానికి వచ్చిన ఎమ్మెల్యేకు చెక్కును ఇచ్చి, సమాజంపై తనకున్న సేవాభావాన్ని చాటుకు న్నారు. ఈ సందర్భంగా చిన్న వయస్సులోనే సేవా కార్యక్రమాలకు ముందుకు వచ్చిన దాత అశోక్‌యాదవ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కాంగ్రెస్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, అశోక్, నందిగామ శంకర్ తది తరులు పాల్గొన్నారు.


ఆర్గానిక్ క్షేత్రాన్ని సందర్శించిన జిల్లా రైతు బృందం

సేంద్రియ పంటలు ఆరోగ్యకరం

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): సేంద్రియ ఎరువు లతో పండించిన పంటలు మనకు ఆరోగ్యకరమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి తెలిపారు. అంకుశాపూర్‌లోని పిట్టల ఆర్గా నిక్ ఫామ్‌ను బుధవారం రైతులతో కలిసి సందర్శించారు. రసాయన ఎరువులతో పండించిన పంటలతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతు న్నారని అన్నారు. పిట్టల ఆర్గానిక్ క్షేత్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలని తెలి పారు. కార్యక్రమంలో క్షేత్రం నిర్వహకులు పిట్టల శ్రీశైలం, కృష్ణవేణి, రైతులు ఉన్నారు.


వాలీబాల్ టోర్నీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

క్రీడలతో శారీరక దారుఢ్యం

దోమ, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): క్రీడలు శారీరక, మానసిక దారు ఢ్యానికి దోహదం చేస్తాయని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. అయినాపూర్‌లో బుధవారం టీచర్ లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం 2007 బ్యాచ్‌కు చెందిన టెన్త్ విద్యార్థులు నిర్వహించిన వాలీబాల్ పోటీలను ప్రారంభిం చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.


మైసమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

ఘనంగా మైసమ్మ తల్లికి బోనాలు

నవాబుపేట, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): నారేగూడలో బుధవారం మైసమ్మ తల్లి బోనాలను నిర్వహించారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్ని పూజలు చేశారు. గ్రామంలో బోనాల ఊరేగింపు, జోగిని శ్యామల ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్‌రెడ్డి, నాయకలుః తిరుపతిరెడ్డి, శేఖర్‌రెడ్డి, పర్మయ్య, రఘునందన్‌రెడ్డి, రాజు, శివకుమార్, అనం తయ్య, శివరాజ్, మైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నాగారంలో పోచమ్మ బోనాలు

ధారూరు: నాగారంలో కొనసాగుతున్న తుల్జాభవానీ జాతరలో భాగంగా బుధ వారం పోచమ్మ దేవతకు బోనాలను సమర్పించారు. మహిళలు బోనాలతో ఊరేం గింపుగా అమ్మవారి ఆలయానికి చేరి ప్రదక్షిణలు నైవేద్యాన్ని సమర్పించారు.


నాగారంలో బోనాల ఊరేగింపు



మేడ్చల్ పెద్దచెరువుకు మహర్దశ

- కట్టపై సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.50లక్షలు మంజూరు
- మరో రూ.50లక్షలకు ప్రతిపాదన

మేడ్చల్ టౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ పెద్దచెరువు కట్టకు మహర్దశ కలగనుంది. చెరువు కట్టను మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దటానికి పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలం కానున్నాయి. మూడు వందల ఎక రాల విస్తీర్ణం కలిగి.. వేల ఎకరాలకు సాగు నీరందించే పెద్ద చెరువును అభివృద్ధి పరచాలని 30 ఏళ్లుగా స్థాని కులు డిమాండ్ చేస్తున్నప్పటికీ కట్ట మాత్రం మరమ్మతు లకు నోచుకోవడం లేదు. పెద్ద చెరువును అభివృద్ధి చేయ టంతో పాటు కట్టను మినీ ట్యాంక్‌బండ్‌గా మారుస్తామని ఎన్నికలకు ముందు గత పాలకులు ఇచ్చిన హామీలు నీటి మూటలుగానే ఉన్నాయి. ప్రస్తుతం చెరువు కట్టను అభి వృద్ధి పరచటానికి మున్సిపల్ పాలకవర్గం తీర్మానిస్తూ రూ.50లక్షలు కేటాయించటం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, మున్సిపల్ పాలకవర్గం గడువు 2025 జనవరి 27న ముగియనుండటంతో ఇటీవల జరి గిన కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ మణికంఠగౌడ్ చెరువు అభివృద్ధికి రూ.కోటి నిధులు విడుదల చేయా లంటూ ప్రతిపాదనలు పెట్టారు. దాంతో ముందుగా రూ.50వేలు కేటాయిస్తామని, అదనంగా మరో రూ.50లక్షలను సమకూరుస్తామని కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

మరో రూ.50 లక్షలకు ప్రతిపాదన

ప్రస్తుతం రూ.50లక్షల మున్సిపల్ నిధులు కట్ట అభివృ ద్ధికి కేటాయిస్తున్నప్పటికీ అదనంగా మరో రూ.50లక్షలు జాతీయ రహదారుల సంస్థ ద్వారా మంజూరు చేయాలని మున్సిపల్ తరఫున ప్రతిపాదన పంపనున్నట్లు సమా చారం. ప్రస్తుతం మేడ్చల్‌లోని జాతీయ రహదారిపై వంతెన నిర్మాణ పనులు కొనసాగుతున్నందున.. రాకపోక లకు ఇబ్బందులు కలగకుండా సర్వీసు రోడ్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దాంతో మేడ్చల్ పట్టణానికి చేరుకునే వాహనాల కోసం సర్వీసు రోడ్డుకు బదులుగా పాత జాతీయ రహదారిగా ఉన్న పెద్ద చెరువు కట్టను అభివృద్ధి చేయాలని కోరుతూ జాతీయ రహదారుల సంస్థకు కలెక్టర్ ద్వారా ప్రతిపాదన పంపాలని మున్సిపల్ పాలకవర్గం, స్థానిక అధికారులు నిర్ణయించారు.

కట్ట అభివృద్ధితో సాఫీగా ప్రయాణం

పెద్ద చెరువు కట్టపై సీసీ రోడ్డు వేస్తే రాకపోకలు సాఫీగా సాగుతాయి. ప్రస్తుతం జాతీయ రహదారి వంతెన పనులు కొనసాగుతున్నందున.. మేడ్చల్ చెక్‌పోస్టు నుంచి పట్టణానికి చేరేందుకు వాహనదారులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. నగరం నుంచి మేడ్చల్ పట్టణానికి చేరుకునే వాహనాలు చెక్‌పోస్టు నుంచి పెద్ద చెరువు కట్ట మీదుగా పట్టణంలోకి ప్రవేశించే వీలుంటుంది. అదే విధంగా చెక్‌పోస్టు నుంచి అత్వెల్లి వెళ్లే వాహనాలు కట్ట మీదుగా జాతీయ రహదారితో సంబంధం లేకుండా లింకు రోడ్ల సాయంతో మేడ్చల్ దాటి వీలుంది. అదేవిధంగా చెరువు కట్ట మీదుగా మేడ్చల్ పట్టణం దాటి వెళ్లే వాహ నాలు కింది బస్తీ చేపల మార్కెట్ మీదుగా మహవీర్ చౌరస్తా, పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నుంచి తుమ్మ చెరువు కట్ట వద్దకు చేరుకుంటాయి. అక్కడి నుంచి సాఫీగా పట్టణం దాటే వీలుంటుంది. దాంతో పట్ట ణంలో నిర్మానుష్యంగా ఉండే ప్రాంతాల్లో వాహనాల రాక పోకలు పెరిగి కొత్తదనం సంతరించుకునే వీలుంటుంది.

సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి



మున్సిపల్ తరఫున మంజూరు చేసిన రూ.50లక్ష లతో కట్టపై పూర్తిస్థాయిలో సీసీ రోడ్డు నిర్మాణం చేప ట్టలేం. అదనంగా మరో రూ.50లక్షలు జాతీయ రహ దారుల సంస్థ కేటాయిస్తే పట్ట ణంలోని చేపల మార్కెట్ నుంచి చెక్‌పోస్టు సుతారి గూడ చౌరస్తా జాతీయ రహదారి వరకు రోడ్డు నిర్మాణం చేపట్టవచ్చు. ఎన్‌హెచ్‌ఏకు ప్రతిపాదన పంపాం.

- నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్

కట్ట అభివృద్ధితో పూర్వవైభవం



నా వార్డు పరిధిలోని చెరువు కట్టను అభివృద్ధి పరి చేందుకు యత్నించాను. నిధుల కొరత కారణంగా ఇన్నాళ్లు సాధ్యపడలేదు. ప్రస్తుతం మున్సిపల్ కౌన్సిల్ తరఫున నిధులు కేటాయిం చారు. పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచేందుకు అవసర మైన అదనపు నిధులు కేటాయించేందుకు పాలక వర్గం సుముఖంగా ఉంది.

- మణికంఠ గౌడ్, కౌన్సిలర్, 6వ వార్డు



సీఎంను కలిసిన ఎంపీ మల్లు రవి

ఆమనగల్లు, డిసెంబరు 25(ఆంధ్ర జ్యోతి): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని బుధవారం నాగర్‌క ర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి మర్యాదపూర్వకంగా కలి శారు. ఈమేరకు హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రిని కలిసి మల్లు రవి పుష్పగుచ్ఛం అంద జేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

అక్రమంగా కార్మికుల వినియోగం


మాట్లాడుతున్న సంగీతఠాకూర్

తాండూరు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): తాండూరు మున్సి పల్ ఛైర్‌పర్సన్ ఇంట్లో పనిచేస్తున్న పారిశుధ్య పనివా రిని సొంతానికి వాడుకోకుండా ప్రజల పనులకు పంపాలని కౌన్సిలర్ సంగీతఠాకూర్ అన్నారు. బుధవారం ఆమె మాట్లాడారు. ఛైర్‌పర్సన్ తన ఇం ట్లో మున్సిపల్ వర్కర్లతో పనిచేయించు కుంటున్నారని.. 'ప్రభుత్వ పని వారు మీ ఇంట్లో పని చేయడానికి ఉన్నారా? అని ప్రశ్నించారు. జవాన్లను బెదిరించేందుకు రిజిష్టర్లు చెక్ చేస్తున్నారా? అని ప్రశ్నిం చారు. వార్డుల్లో పారిశుధ్య కార్మికులు లేక జవాన్లు ఇబ్బందులు పడుతుంటే మున్సిపల్ లేబర్‌తో మీ ఇంట్లో ఎలా పనిచేయించుకుంటారని ప్రశ్నించారు. మున్సిపాలిటీని చెత్త మున్సిపాలిటీగా మార్చుతున్నారని కమిషనర్, ఛైర్‌పర్స న్లపై ఆమె మండిపడ్డారు. పారిశుధ్య పనులు సరిగ్గాచేయక ప్రజలు డెంగీ, మలేరియా, టైఫాయిడ్‌ల బారిన పడు తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ఉమ్రా యాత్రకు తరలిన ముస్లింలు


ఎయిర్‌పోర్టులో ముస్లింలు

శంషాబాద్ రూరల్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఉమ్రా యాత్రకు బుధ వారం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి ముస్లింలు తరలివెళ్లారు. కాగా, ఆ బృందంలో తెలుగు రాష్ట్రాల్లోని నలుమూ లల నుంచి మహిళలు, వృద్ధులు, చిన్నా రులు కలిసి మక్కా మదీనాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించేందుకు తరలివెళ్లారు. మొత్తం 50మంది ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరగా కుటుంబ సభ్యులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆల్ మీజాన్ టూర్స్ అండ్ ట్రావెల్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆసిఫ్ మొహ్మద్ ఫయాజ్ అలీ మాట్లాడుతూ మక్కాలోని మదీనాలో ప్రార్థన లతో మనశ్శాంతితోపాటు మానసికంగా, శారీరకంగా దోహ దపడుతుందన్నారు. యాత్ర పూర్తయ్యేవరకు అన్ని సౌక ర్యాలు కల్పిస్తామని తెలిపారు.

తండాలను కలిపి జీపీగా ఏర్పాటు చేయాలి

నందిగామ, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మండల పరిధి లోని బండకుంట తండా, పెద్దకుంట తండా, చిన్నకుంట తండాలను కలిపి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని బుధవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఆయన నివాసంలో కలిసి ఆయా తండాల ప్రజలు వినతిపత్రం అందజేశారు. మూడు తండాల్లో మొత్తం జనాభా 750 మంది ఉన్నామని, 350 ఓట్లు ఉన్నాయని ఎమ్మెల్యేకు తెలి పారు. ప్రస్తుతం నందిగామ గ్రామపంచాయతికి ఆమ్లెట్ తండాలుగా ఉన్నాయన్నారు. నందిగామకు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్నామని, అక్కడికి వెళ్లాలంటే బైపాస్ రోడ్డు, రైల్వేట్రాక్ దాటి వెళ్లాలని.. ప్రమాదాలు సంభవిస్తున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చినవారిలో శ్రీనునాయక్, గోపాల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఏఎంసీ ఛైర్‌పర్సన్ గీతా నర్సింహ


ఛైర్‌పర్సన్ గీతా నర్సింహను సత్కరిస్తున్న నాయకులు

ఆమనగల్లు, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమ కార్య క్రమాల్లో రాష్ట్రం ఆదర్శంగా నిలిచిం దని, రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్య మని ఆమనగల్లు మార్కెట్ ఛైర్‌ప ర్సన్ యాట గీతా నర్సింహ అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతీ ఒక్కరికి రైతు భరోసా అంది స్తుందని చెప్పారు. ఆమనగల్లు పట్టణంలో బుధ వారం ఛైర్‌పర్సన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరిం చిన గీతను మండల పరిధిలోని కోనాపూర్ గ్రామానికి చెందిన నాయకులు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతా నర్సింహను మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ లకనుగుణంగా అర్హులైన రైతులందరికీ రూ.2ల క్షల వరకు రుణమాఫీ చేసినట్లు చెప్పారు. దేశం లోనే రుణమాఫీ సాహసోపేత నిర్ణయమని అన్నారు. రైతులు ధాన్యాన్ని మార్కెట్ యార్డ్ ల్లోనే విక్రయించాలని, దళారులను నమ్మి మోస పోవద్దని సూచించారు. మార్కెట్ కమిటీ డైరె క్టర్లు శ్రీశైలం, సంపత్, కాంగ్రెస్ మండలాధ్య క్షుడు జగన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, నాయకులు శ్రీశైలం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం

- ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి


రెడ్డి సేవా సమితి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, రెడ్డి నేతలు

షాద్‌నగర్ అర్బన్, డిసెంబరు 25(ఆంధ్ర జ్యోతి): రాజకీయ పార్టీలకు అతీతంగా రెడ్డి కుల స్థులందరూ ఐక్యతను చాటి, ఆపదలో ఉన్నవారి ఆదుకోవడానికి ముందుకు రావాలని మహబూ బ్‌నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. షాద్‌నగర్ రెడ్డి సేవా భవ నంలో బుధవారం సంఘం అధ్యక్షుడు కె. మద న్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన రెడ్డి సేవా సంఘం, రెడ్డి యువజన సేవా సంఘాల 2025 నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన నవీన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డిల హక్కుల సాధన, అభివృ ద్ధికి రెడ్డి సంఘాలన్నీ ఒకే వేదికపైకి రావాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా అభివృద్ధి చెందిన రెడ్డిలు సైతం సంఘ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. డీసీసీబీ జిల్లా డైరెక్టర్ కంకంటి మంజు లారెడ్డి మాట్లాడుతూ షాద్‌నగర్ రెడ్డి మహిళా సంఘం భవన నిర్మాణం కోసం కొనుగోలు చేసే స్థలంలో సగం డబ్బును తాను చెల్లిస్తానని హామీ ఇచ్చారు. మిగిలిన సగం డబ్బును తన సొంత గ్రామమైన మేకగూడ రెడ్డి సంఘం సభ్యులు సమకూరుస్తారని తెలిపారు. రెడ్డి మహిళా భవన నిర్మాణానికి రెడ్డిలు పూర్తి సహ కారం అందించాలని కోరారు. షాద్‌నగర్ ఏఎంసీ ఛైర్మన్ సులోచనా కృష్ణారెడ్డి, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యుడు చెంది మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పి.వెంకట్‌రాంరెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, పి.విష్ణువర్ధన్‌రెడ్డి, మేకగూడ సింగిల్ విండో మాజీ ఛైర్మన్ జనార్ధన్‌రెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బి.జగన్‌మోహన్‌రెడ్డి, రెడ్డి సేవా సమితి నాయకులు గుర్రం రవీందర్‌రెడ్డి, ఎం.నర్సింహారెడ్డి, అరుంధతిరెడ్డి, జి.వసంతారెడ్డి, బి.శ్రీనివాస్‌రెడ్డి, పి.అంజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, జి.శ్రీ నివాస్‌రెడ్డి, ఎ.నరేష్‌రెడ్డి, సి.విష్ణువర్ధన్‌రెడ్డి, బి.అ జయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపికైన డిగ్రీ కాలేజీ విద్యార్థినులు

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపిక

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి అంకుశాపూర్‌లో నిర్వహిస్తున్న గురుకుల విద్యార్థినుల ఆటల పోటీల్లో మహేంద్రహిల్స్ మహిళా డిగ్రీ కళాశాల బాలికలు హ్యాండ్‌బాల్ జాతీయస్థాయి జట్టుకు ఎంపి కయ్యారు. ఈ నెల 27న తమిళనాడు, దుండిగల్‌లోని జేఎన్‌టీ యూ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించే 46వ బాలికల జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్-2024 పోటీల్లో మహేంద్ర హిల్స్ కాలేజీకి చెందిన అనూష, కల్పన పాల్గొంటారని ప్రిన్సి పాల్ స్నేహలత బుధవారం తెలిపారు.


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

కీసర రూరల్, డిసెంబరు 25(ఆంధ్ర జ్యోతి): దమ్మాయిగూడను ఆదర్శ మున్సిపాలి టీగా తీర్చిదిద్దాలని మేడ్చల్ ఎమ్మెల్యే సీహెచ్. మల్లారెడ్డి అన్నారు. బుధవారం 12వ వార్డులో రూ.28లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వసుపతి ప్రణీత, పీసీసీ ఉపాధ్య క్షుడు వజ్రేష్‌యాదవ్, వైస్‌ఛైర్మన్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు అనురాధ, సరిత, నాయకుడు రామారావు తదితరులు పాల్గొన్నారు.

మనుస్మృతి ప్రతుల దహనం


మనుస్మృతి కాపీలను దహనం చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

తాండూరు, డిసెంబరు 25(ఆంధ్ర జ్యోతి): తాండూరులోని అంబేడ్కర్ చౌర స్తాలో బుధవారం ప్రజాసంఘాల ఆధ్వ ర్యంలో మనుస్మృతి కాపీలను దహనం చేశారు. డిసెంబరు 25న అంబేడ్కర్ మహా రాష్ట్రలోని కొలబా(నేటి రాయఘడ్) జిల్లాలో మనుస్మృతి కాపీలను తగులబె ట్టిన విషయాన్ని నాయకులు గుర్తుచేశారు. కార్యక్రమంలో కేఎన్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్య క్షుడు చంద్రప్ప, పీడీఎస్‌యూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్, నాయకులు అంజిలప్ప, బలరామ్, అంజి, పకీరప్ప, అశోక్, విజయేందర్, నవీన్, అమృతయ్య, శ్యాంసంగ్ పాల్గొన్నారు.

కొడంగల్: కొడంగల్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో కేఎన్‌పీ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రప్ప, పీడీఎస్‌యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో మను స్మృతి ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని కాలరాసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసేం దుకు చూస్తోందని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేద, బడుగు బలహీన వర్గాలు తమ హక్కుల కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటాల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ప్రజాసంఘాల నాయకులు మహేశ్, వెంకటయ్య యు.రమేశ్‌బాబు, దస్తప్ప, సాయిలు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు


కొడంగల్ రూరల్: కొడంగల్ బెథెస్త చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

క్రిస్మస్ వేడుకలను వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే చర్చీల్లో ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవులు ప్రార్థనల అనంతరం కీర్తనలు ఆలపించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు చర్చీల్లో ఫాదర్లు, పాస్టర్లు, క్రైస్తవులతో కలిసి కేక్ కట్‌చేసి ప్రజలకు పంచిపెట్టారు. వికారాబాద్‌లోని మెథడిస్ట్ చర్చిలో అసెంబ్లీ స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్, ఇతర నాయకులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలని ఈ సందర్భంగా స్పీకర్ కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ మొదలైంది డిసెంబరు నెలలోనే అని, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ పుట్టిన రోజు కూడా డిసెంబరు నెలనే కావడం విశేషమన్నారు. ఇదిలా ఉంటే రెండు జిల్లాలో వేడుకలను నిర్వహించారు.

- ఆంధ్రజ్యోతి నెట్‌వర్క్, డిసెంబరు 25


పరిగిలో క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తదితరులు


ఘట్‌కేసర్‌లో చర్చిలో స్థలం లేక వరండాలో వేచి ఉన్న భక్తులు


తాండూరు: మెథడిస్ట్ చర్చిలో నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి


మోమిన్‌పేట్‌లో క్రిస్మస్ కేక్ కట్‌చేస్తున్న యువకులు


బొంరాస్‌పేట్‌లో క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు


వికారాబాద్‌లోని మెథడిస్ట్ చర్చిలో ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు



తాండూరు: నజరేతు చర్చి వేడుకల్లో పాల్గొన్నప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి


పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్‌చేస్తున్న నాయకులు


పరిగి మండలం రాఘవాపూర్ చర్చిలో కేక్ కట్‌చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి, పాల్గొన్న నాయకులు, క్రైస్తవులు


పూడూరులో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులు

అంతటా వాజ్‌పేయి శతజయంతి వేడుకలు


వికారాబాద్: వాజ్‌పేయి జయంతి వేడుకల్లో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

వికారాబాద్/కొడంగల్ రూరల్/తాండూరు/ఘట్‌కేసర్/కీసర/దౌల్తాబాద్/మేడ్చల్ టౌన్,డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి వేడుకలను బీజేపీ నాయకులు, శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికారా బాద్ సమీప ఆలంపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సహకారంతో విద్యార్థులకు దు ప్పట్లు పంపిణీ చేశారు. బీజేపీ నాయకుడు వడ్లనందు, నాయకులు శివరాజు, విజయభాస్కర్‌రెడ్డి, నరోత్తంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కొప్పుల రాజశేఖర్‌రెడ్డి, పాండుగౌడ్, వివేకానందరెడ్డి, శరణరెడ్డి, మోహన్‌రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు. అటల్ బిహారివాజ్‌పేయి దేశానికి ఎనలేని సేవలందించారని కొడంగల్ బీజేపీ నాయకులు పున్నం చంద్‌లహోటి, బస్వరాజ్ అన్నారు. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సి.మురళీధర్‌రెడ్డి, మోహన్‌రావు, గోపాలక్రిష్ణ పాల్గొన్నారు. తాండూరులో వాజ్‌పేయి చిత్రపటానికి నాయకులు నివాళులు అర్పించారు. సుపరిపాలన దినోత్సవాన్నీ నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా మోర్చా నాయకురాలు సాహశ్రీలత, గాజుల శాంత్‌కుమార్, శివకుమార్, నాగారం మల్లేశం, కృష్ణ, భద్రేశ్వర్, చంద్రశేఖర్, కృష్ణ, రాజు, ప్రహ్లాద్, ప్రభాకర్‌గౌడ్, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. ఘట్‌కేసర్‌లో బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. దేశ ప్రగతికి మూలమైన గ్రామ సడక్ యోజన, స్వర్ణ చతుర్భుజి రోడ్ల నిర్మాణం వంటి చారిత్రక కార్యక్రమాలను చేపట్టిన గొప్ప నేత వాజ్‌పేయి అన్నారు. కార్యక్రమంలో హనుమాన్, ఆంజనేయులు, శరత్, విక్రంరెడ్డి పాల్గొన్నారు. అటల్ బిహారి వాజ్‌పేయి జన్మదిన వేడుకలను కీసరలో ఘనంగా నిర్వహించారు. అటల్ బిహారి వాజ్‌పేయి జయంతిని దౌల్తాబాద్‌లో నిర్వహించారు. నాయకులు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు సతీశ్, నర్సిములు, అశోక్, బుగ్గప్ప, మోహన్‌రెడ్డి, వెంకటేశ్, కృష్ణ, అంజన్‌కుమార్, హనుమంతు, ప్రవీణ్, శేఖర్, సరేశ్ తదితరులు పాల్గొన్నారు. అటల్ బిహారి వాజ్‌పేయి జయంతిని మేడ్చల్‌లోని నిర్వహించారు. వాజ్‌పేయి విగ్రహానికి బీజేపీ నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, జగన్‌గౌడ్, ప్రేమ్‌దాస్, ప్ర భాకర్‌రెడ్డి, శ్రీకాంగ్ తదితరులు పాల్గొన్నారు.


మేడ్చల్‌లో వాజ్‌పేయి విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

మాలధారులకు, పోలీసులకు మధ్య వాగ్వాదం

● డీజే సౌండ్ తగ్గించే అంశంపై గొడవ

మేడ్చల్ టౌన్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): అయ్యప్ప పడిపూజకు ఏర్పాటు చేసుకున్న డీజే సౌండ్‌తో పోలీసులకు, భక్తులకు మధ్య వాగ్వాదం జరిగింది. గ్రామపెద్దల జోక్యంతో సద్దుమణిగింది. వివరాల్లోకి వెళ్తే.. కండ్లకోయలో శ్రీనివాస్‌గౌడ్ అనే భక్తుడు బుధవారం పడిపూజ నిర్వహించారు. డీజేసౌండ్ సిస్టం పెట్టి భజనలు చేస్తుండగా సమీప చర్చిలో క్రిస్మస్ ప్రార్థనలు చేసే వారు సౌండ్ కాస్త తగ్గించాలని కోరారు. స్వాములు వినకపోవడంతో 100కు డయల్ చేశారు. మేడ్చల్ ఎస్‌ఐ అశోక్ సిబ్బందితో చేరుకుని సౌండ్‌ను కొంత తగ్గించాలని మాలధారులను కోరారు. దీంతో కొందరు స్వాములు ఎస్‌ఐతో వాగ్వాదానికి దిగారు. భజన చేసుకుంటే అడ్డుకోవడం సరికాదన్నారు. వారితో ఎస్సై మాట్లాడుతూ.. ఇతరులకు ఇబ్బంది కల్గించొద్దనే సౌండ్ తగ్గించాలని కోరుతున్నానన్నాడు. వీరి గొడవ పెద్దది కాకుండా గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి పోలీసులను పూజా ప్రాంగణం నుంచి బయటికి తోలుకొచ్చి స్వాములను సముదాయించి సౌండ్‌ను తగ్గించారు. పూజ ముగిసేంత వరకు పోలీసులు అక్కడే ఉన్నారు.

వడివడిగా వరినాట్లు

(5వ పేజీ తరువాయి)

వరిసాగుపై ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటికే మండల పరిధిలోని ఘట్‌కేసర్, కొండాపూర్, బొక్కోనిగూడ, చందుపట్లగూడ, పోచారం అన్నోజిగూడలో వరినాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ ఏడాది వర్షాలు ఆశించిన స్థాయిలో కురువక బోర్లు, బావుల్లో నీళ్లు తగ్గే వీలుంది. దీంతో బోర్లు, బావుల కింద సాగు తగ్గే అవకాశం ఉన్నదని రైతులు వాపోతున్నారు.

ఆలస్యమవుతున్న పనులు

యాసంగిలో వరినాట్లు రైతులంతా ఒకేసారి ప్రారంభించడంతో ట్రాక్టర్లకు, కూలీలకు డిమాండ్ పెరిగింది. దుక్కులు దున్నడం మొదలు గొర్రు కొట్టడం వరకు రైతులు పూర్తిగా ట్రాక్టర్లనే వినియోగిస్తున్నారు. దీంతో ట్రాక్టర్లకు డిమాండ్ పెరిగింది. బురద పనికి ట్రాక్టర్ గంటకు రూ.1,300 చొప్పున వసులు చేస్తున్నారు. అలాగే వరినాట్ల కోసం మహిళలకు ఎకరం నాటుకు రూ.5,500 తీసుకుంటున్నారు. వ్యవసాయ పనులకు వచ్చే మగవారికి రూ.వెయ్యి ఇస్తున్నారు. అయినప్పటికీ కూలీలు దొరక్క పనులు ఆలస్యం అవుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సన్నాల సాగు పెరిగే అవకాశం

యాసంగిలో సన్న రకాల సాగు పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. సన్న రకాలు సైతం దొడ్డు రకాల సమయానికే కోతకొచ్చే వంగడాలు అందుబాటులోకి రావడంతో రైతులు సన్నాల సాగుపై దృష్టి సారిస్తున్నారు. అలాగే ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తుండడంతో సన్నరకం సాగు పెరిగేందుకు కారణమని అధికారులు వివరిస్తున్నారు. బియ్యం ధరలు బాగా పెరడంతో కొంత మంది రైతులు బియ్యం పట్టించి విక్రయించే వారు సైతం సన్న రకాల సాగుపై దృష్టి సారిస్తున్నారు. మండలంలో 3,500 నుంచి 3,800 ఎకరాల్లో, అలాగే జిల్లా వ్యాప్తంగా 13,788 ఎకరాల్లో వరి సాగు చేయనున్నట్లు అంచనా వేశారు.

అందుబాటులో సరిపడా ఎరువులు



యాసంగి వరి నాట్లకు అవసరమైన ఎరువులు సిద్ధంగా ఉంచాం. డీఏపీ, యూరియా, జింక్ సల్ఫేట్ వంటి ఎరువులను ఘట్‌కేసర్, ఎదులాబాద్ సహకార సంఘం కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాం. ఎలాంటి ఇబ్బంది ఉన్నా రైతు వేదికల్లో సమాచారం అందిస్తే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

- బాసిత్, వ్యవసాయ శాఖ అధికారి, ఘట్‌కేసర్

'సీఎం సహాయ నిధి పేదలకు వరం'

తాండూరు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరం లాంటిందని ప్రభుత్వ విప్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం తాండూరులోని తన నివాసంలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఇంద్రానగర్‌కు చెందిన బి.వెంకటమ్మకు రూ.34వేలు, ఖాన్ కాలనీకి చెందిన ఉమర్ అహ్మద్‌కు రూ.34 వేలు, పెద్దేముల్ మండలం గాజీపూర్‌నకు చెందిన బిచ్చిరెడ్డికి రూ.52,500 చెక్కులను ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రయోగం చేసేదెలా!

(5వ పేజీ తరువాయి)

కళాశాలల్లో 3,435 మంది విద్యార్థులున్నారు. వీరిలో ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థుల్లో జనరల్ సైన్స్ విద్యార్థులు 348 మంది ఉండగా, ఒకేషనల్ 765 మంది ఉన్నారు. సెకెండియర్ విద్యార్థుల్లో సైన్స్ (జనరల్) విద్యార్థులు 558 మంది, ఒకేషనల్ 1,339 మంది మొత్తం 1,897 మంది విద్యార్థులు ప్రయోగ పరీక్షలకు హాజరుకానున్నారు. ఫస్టియర్‌లో సైన్స్, ఒకేషనల్ విద్యార్థులకు తరగతులు నిర్వహించినా.. పరీక్షలు మాత్రం సెకెండియర్‌లోనే నిర్వహించే విషయం తెలిసిందే.

ఏడేళ్లుగా మొక్కుబడిగానే

గతంలో సైన్స్ విద్యార్థుల నుంచి స్పెషల్ ఫీజు వసూలు చేసే వారు. దాంతో కళాశాలకు అవసరమైన సైన్స్ సామగ్రి కొనుగోలు చేసేవారు. 2015 నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉచిత విద్య అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో అడ్మిషన్ల సమయంలో తీసుకునే ఫీజు నిలిపివేశారు. ప్రయోగాల నిర్వహణకు అవసరమయ్యే రసాయనాలు, పరికరాలు కొనుగోలు చేసేందుకు రెండేళ్ల పాటు ఇంటర్ బోర్డు నిధులు విడుదల చేసింది. ఆ తర్వాత నిధులు విడుదల నిలిచిపోయింది. ఏడేళ్ల నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రయోగ తరగతులు మొక్కుబడిగానే కొనసాగుతున్నాయి. ఏటా ప్రయోగ తరగతుల నిర్వహణకు ఒక్కో కళాశాలకు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు అవసరమవుతాయని చెబుతున్నారు. ప్రాక్టికల్స్ నిర్వహణకు అవసరమైన నిధులు విడుదల చేస్తామని ఇంటర్ విద్యా శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే.

ఫిబ్రవరిలోనే ప్రాక్టికల్స్

ఈ విద్యా సంవత్సరంలో డిసెంబరు నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేసి ఫిబ్రవరిలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ప్రాక్టికల్, థియరీ పరీక్షల షెడ్యూల్ కూడా ప్రకటించారు. ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు 90 రోజుల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. సైన్స్ విద్యార్థులు వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించ డానికి ప్రాక్టికల్స్‌లో అధిక మార్కులు తెచ్చుకోవడం ముఖ్యం. ప్రాక్టికల్ సిలబస్ ప్రకారం ప్రయోగశాలలో ప్రయోగాలు నిర్వహిస్తేనే ఎక్కువ మార్కులు తెచ్చుకోవడం సాధ్యమవుతుంది. పరీక్షలు సమీపిస్తున్న ఈ సమయంలోనైనా ప్రయోగాలు నిర్వహించేందుకు అవసరమైన రసాయనాలు, పరికరాలు అందుబాటులో ఉంచే విధంగా ఇంటర్ విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సామగ్రి కొనుగోలుకు చర్యలు



ప్రయోగాల నిర్వహణకు అవసరమైన రసాయనాలు, పరికరాలు కొనుగోలుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ఏళ్లుగా ప్రయోగశాలల నిర్వహణ కష్టతరంగా మారింది. విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయడం నిలిపివేసినప్పటి నుంచి ప్రయోగశాలల నిర్వహణ ఇబ్బందికరంగా మారింది. క్షేత్ర స్థాయి పరిస్థితిని గుర్తించిన ఇంటర్ విద్యా కమిషనర్ చొరవతో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.25 వేల చొప్పున నిధులు విడుదల చేశారు.

- శంకర్‌నాయక్, నోడల్ అధికారి, ఇంటర్ విద్యాశాఖ, వికారాబాద్

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన పాత తాండూరు


పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, అయ్యప్ప భక్తులు

తాండూరు, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): అయ్యప్ప పాటలు, శరణ్‌ఘోషలు, అభిషేక పూజలను బుధవారం వైభవంగా నిర్వహించారు. పాత తాండూరు వెంకటేశ్వర, రామలింగేశ్వర ఆలయంలోని మణికంఠ ఆశ్రమ స్వాములు పడిపూజ జరిపించారు. శాంతు గురుస్వామి ఆధ్వర్యంలో పూజలు కొనసాగాయి. గురుస్వాములు చంద్రశేఖర్, జైపాల్‌రెడ్డి ఆలపించిన భజన పాటలు అలరించాయి. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు సంపత్‌కుమార్, భద్రేశ్వర ఆలయ చైర్మన్ పటేల్ కిరణ్, మణికంఠ ఆశ్రమ స్వాములు సత్యనారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, పటేల్ ప్రవీణ్, మునీందర్‌స్వామి, వెంకట్, శ్రావణ్ పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి దాతల విరాళం


దాతల వివరాలు నమోదు చేసుకుంటున్న గ్రామస్తులు

తాండూరు రూరల్, డిసెంబర్ 25(ఆంధ్రజ్యోతి): అంతారంలో హనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలిచ్చేందుకు దాతలు ముందుకువస్తున్నారు. బుధవారం బాల్‌రెడ్డి రూ.51 వేలు ఇవ్వగా, వార్డు మాజీ సభ్యుడు భీమ్లానాయక్ దంపతులు ఆలయం వద్ద ఏకశిల ధ్వజస్తంభం అందిస్తామని హామీ ఇచ్చారు. రొంపల్లి సంతోష్‌కుమార్ గర్భగుడి సామగ్రి, జి.శ్రీనివాస్ రూ.25వేల ఇస్తామయన్నారు. తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ శాంతు, ఆలయ కమిటీ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, సల్లా సంపత్‌కుమార్, కాసుల నారాయణరెడ్డి, వసుల రవి, కోటప్ప, బాలప్ప, శేఖర్, కమిటీ సభ్యులు విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు.

వైభవంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు


శివాలయంలో ప్రతిష్ఠాపనలో పూజల్లో పాల్గొన్న ప్రమోదిని తదితరులు

తాండూరు రూరల్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): సిరిగిరిపేట్ గ్రామ శివాలయంలో బుధవారం నవగ్రహ ప్రతిష్ఠాపన పూజలను నిర్వహించారు. పూజల్లో తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తల్లి, మాజీ జడ్పీటీసీ ప్రమోదిని పాల్గొన్నారు. అనంతరం శివునిడిని దర్శించుకుని పూజలు చేశారు. ఆమె వెంట పూజల్లో బీఆర్‌ఎస్ నాయకురాలు శకుంతల, నాయకులు శేఖర్, పాండురంగారెడ్డి, అనంతయ్యగౌడ్, రాకేష్‌గౌడ్, ఇంతియాజ్, నర్సింహ, విశ్వనాథరెడ్డి, తదితరులు ఉన్నారు. అనంతరం ప్రమోదిని చెంగోల్‌కు చెందిన వారి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

అభివృద్ధి పనులకు
నేడు భూమి పూజ

బొంరాస్‌పేట్, డిసెంబరు 25 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి గురువారం బొంరాస్‌పేట్ మండలంలో అభివృద్ధి పనులకు భూమి పూజ నిర్వహించనున్నట్లు బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సిములు, ఆవుటి శేఖర్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కొడంగల్‌లో బీసీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల అదనపు భవన నిర్మాణం, దుద్యాలలో సమీకృత మండల కార్యాలయాలకు భూమి పూజ, దుద్యాల్‌లో తాత్కాలిక పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవం, హకీంపేట్‌లో జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల భవనానికి భూమి పూజ, పీహెచ్‌సీ ప్రారంభోత్సవం, పాఠశాల, కళాశాల, ఐటీఐ కళాశాల నిర్మాణానికి భూమి పూజ, మధ్యాహ్నం 12 గంటలకు సీఎం కప్ పోటీల్లో భాగంగా విజేతలకు బహుమతులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి
ఆర్థిక సాయం


మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న యువసేన సభ్యులు

రూరల్, డిసెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన గిరిజాపురం అంజిలప్ప కూతరు శిరీష అనారోగ్యంతో మృతిచెందింది. ఈ విషయం తెలుసుకున్న తాండూరు మండల బీఆర్‌ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్.సీ.గౌడ్ బాధిత కుటుంబానికి బుధవారం ఆర్థిక సహాయం అందించారు. ఆర్.సి.గౌడ్ యువసేన సభ్యుల ద్వారా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

2025 సంవత్సర
క్యాలెండర్ ఆవిష్కరణ

కడ్తాల్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని రావిచెడ్ గ్రామంలో బుధవారం 2025 నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. క్రైస్తవుల ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను డీసీసీబీ డైరెక్టర్, పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేష్ కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్‌నాయక్ క్యాలెండర్ ఆవిష్కరించారు. మాజీ సర్పంచ్ విఠలయ్యగౌడ్, తదితరులు ఉన్నారు.

బోనమ్మ ఆలయానికి
టైల్స్ అందజేత


కోణాపూర్ బోనమ్మ ఆలయంలో వేసేందుకు టైల్స్ అందజేస్తున్న రొంపల్లి సంతోష్‌కుమార్

తాండూరు రూరల్, డిసెంబర్ 25 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోణాపూర్ గ్రామంలో బోనమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికిదాతలు చేయూతనందిస్తున్నారు. ఇందులో భాగంగా తాండూరుకు చెందిన తెలంగాణ వైశ్య ఫెడరేషన్ యూత్ కార్యదర్శి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రొంపల్లి సంతోష్‌కుమార్ ముందుకు వచ్చారు. బోనమ్మ అమ్మవారికి ఆలయ నిర్మాణానికి తన వంతు తండ్రి రొంపల్లి కిష్టయ్య జ్ఞాపకార్థం టైల్స్(బండలు)ను అందజేశారు. ఆయన ఆలయ కమిటీ సభ్యులు, పెద్దల సమక్షంలో బుధవారం టైల్స్‌ను అందజేశారు. అమ్మవారికి ఆలయానికి సేవ చేసే అవకాశం రావడం అదృష్టమని ఈ సందర్భంగా సంతోష్‌కుమార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం


శివకుమార్(ఫైల్)

కీసర రూరల్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన ఘటన బుధవారం మండల పరిధిలో చోటుచేసుకుంది. కీసర సీఐ తెలిపిన వివరాల ప్రకారం... రాంపల్లికి చెందిన అంకర్ల శివకుమార్(29) చెర్లపల్లిలోని ఇండస్ట్రియల్‌లోని ఓ కంపెనీలో పనిచేస్తున్నాడు. డ్యూటీ ముగించుకుని సాయంత్రం తన బైక్‌పై ఇంటికి వస్తున్నాడు. చెర్లపల్లి-రాంపల్లి రోడ్డులో రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. మట్టి కుప్పలను కార్మికులు రోడ్డుపై వదిలేశారు. అక్కడ ఎటువంటి సూచికలు, హెచ్చరికలు ఏర్పాటు చేయలేదు. ఇది గమనించని శివకుమార్ బైక్‌తో మట్టికుప్పను ఢీకొన్నాడు. అతను రోడ్డుపైన పడిపోయాడు. తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ అస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఏడుగురు పేకాటరాయుళ్లపై కేసు

బషీరాబాద్, డిసెంబరు 25(ఆంధ్రజ్యోతి): పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురిపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ వి.శంకర్ బుధవారం తెలిపారు. దామర్‌చెడ్ శివారులో పేకాట అడుతున్నారనే సమాచారంతో పోలీసులు చేరుకొని ప్యాక్ ఆట ఆడుతున్న వారిని పట్టుకున్నారు. వారి నుంచి రూ.2,100 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.